సంక్షేమ హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీ

వంట గదిని పరిశీలిస్తున్న అలెగ్జాండర్

ప్రజాశక్తి-రాజంపేట: జోనల్ మలేరియా అధికారి డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్ బుధవారం సంక్షేమ హాస్టల్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈడిగ పాలెంలో గల యుపిహెచ్‌సి, ఎస్‌సి, బిసి హాస్టల్ లను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులైన డెంగీ, చికెన్ గున్యా, మలేరియా గురించి అవగాహన కల్పించారు. ఎఎన్ఎం యాప్‌లో డాక్టర్ కంట్రోల్ హైజిన్ ఇష్యూ రైజ్ లను తనిఖీ చేసి ఎఎన్ఎం , ఆశలకు తగు సూచనలు చేశారు. హాస్టల్లో వంటగది, మరుగుదొడ్లను పరిశీలించి పారిశుధ్య నిర్వహణపై పలు సూచనలు, సలహాలు అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు, పాటించవలసిన నియమాల గురించి వార్డెన్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వికాస్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, జోనల్ కార్యాలయపు ఆరోగ్య విస్తరణ అధికారి నిత్య పూజయ్య, ఎస్ఎస్ సబ్ యూనిట్ అధికారి, జోనల్ సిబ్బంది, పిపి యూనిట్ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు, హాజరైన మహిళలు

త్వరలో శ్రీనివాస రిజర్వాయర్ పనులు

మహిళలకు తాళం అందజేస్తున్న సిఎం చంద్రబాబు

- రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లికి కుళాయి నీళ్లు
- ప్రతి అసెంబ్లీలో ఎంఎస్ఎంఇ పార్క్
- కేడర్ మీటింగ్‌లో వన్‌మ్యాన్ షోపై అసంతృప్తి
- చిన్నమండెంలో సిఎం చంద్రబాబునాయుడు వెల్లడి

గృహ ప్రవేశ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/చిన్నమండెం

వచ్చే ఏడాదిలో శ్రీనివాసపురం రిజర్వాయర్ నిర్మాణ పనుల్ని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో నిర్వహించిన మనఇళ్లు..మన గౌరవం, మూడు లక్షల గృహ ప్రవేశ, కేడర్ మీటింగ్ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 2029 నాటికి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ జాగాతో సహా సొంతింటి కలను సాకారం చేస్తామన్నారు. ఇల్లు లేని పేదలు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో 10 వేల ఇళ్లు పూర్తి చేశామన్నారు. దేవగుడిపల్లిలోని 40 ఇళ్లలో 18 ఇళ్లు పూర్తి చేశామని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచితంగా సోలార్ ప్యానళ్లను అందజేస్తామన్నారు. 1991లో విద్యుత్ సంస్కరణలు తెస్తే ఓడించిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రస్తుతం సోలార్, విండ్ వంటి గ్రీన్ ఎనర్జీ ద్వారా లభించే మిగులు విద్యుత్ లభించే రోజులొచ్చాయని గుర్తుచేశారు. జన్‌ధన్ స్కీమ్ కింద రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలకు చెందిన 840 పంచాయతీలకు తాగునీటిని అందిస్తామన్నారు. రాయచోటి నియోజకవర్గ పరిధిలోని చెరువులను నింపడానికి రూ.22 కోట్లు చెల్లింపులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. పెద్దల హయాం నాటి చెరువులను నింపితే భూమే జలాశయం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలోని 200 ప్రాంతాల్లోని రెయిన్ గేజ్‌లు, 50 వేల మంది గ్రామీణ అధికారుల సహకారంతో తుపాన్ నష్టాల్ని గణనీయంగా తగ్గించగలిగామన్నారు. సంజీవని కార్యక్రమ నిర్వహణలో భాగంగా ప్రజలకు 2.5 లక్షల మేరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీలో ఒక ఎంఎస్ఎంఇ పార్కును ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇన్ నేషన్...ఒన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టా మన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చాల న్నారు. మా పార్టీ వాళ్లు తప్పు చేసినా వదులుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, అన్యాయాన్ని సహించబోమని హెచ్చ రించారు. హౌసింగ్ మంత్రి కె.పార్థసారథి మాట్లాడుతూ మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని తెలిపారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై జిల్లా ప్రజానీకం వైసిపిని నిలదీయాలన్నారు. రవాణా శాఖ మంత్రి మండిపల్లి మాట్లాడుతూ జన్‌ధన్ స్కీమ్ కింద రాష్ట్రంలోనే అన్నమయ్య జిల్లాకు టెండర్లు పిలవడం సంతోషకరమని కొనియాడారు. మంత్రులు, చివరిలో రాజంపేట ఇన్‌ఛార్జి జగన్ మోహన్‌రాజుతో కలిసి పార్టీ కేడర్ మీటింగ్‌కు హాజరయ్యారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అండగా నిలుస్తామని భరోసా కలిగించే ప్రయత్నం చేశారు. కార్యకర్త లను ఎవరినీ మాట్లాడనీ యకుండా ముఖ్యమంత్రి చంద్ర బాబు వన్‌మ్యాన్ షో నిర్వహించడం దేనికోసమనే వాదన కార్యకర్తల నుంచి వినిపించింది. కార్యకర్తలతో సమావేశం నిర్వహించడమంటే కార్యకర్తల బాధలను, సమస్యలను తెలుసుకోవాలి. పరిష్కా రానికి కృషి చేయాలి. ఇలా చేయకుండా మేంచెప్పిందే వినాలనే ధోరణితో ఏకపక్షంగా సాగడంవల్ల ఎలాంటి ఉపయోగమూ ఉండదనే గుసగుసలు వినిపించడం గమనార్హం. అనంతరం గృహప్రవేశ లబ్ధిదారులకు తాళాలు, ఇళ్ల స్థలాలను, ఎనర్జీ పరికరాలను, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం పఠాన్ మహబూబ్‌చాన్, సహా మరొక మహిళ కుటుంబాలను బెంగళూరులోని నవజ్యోత్‌గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాత్‌కు దత్తత అప్పగించారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఎ.శ్రీధర్, హౌసింగ్ రాష్ట్ర చైర్మన్ తాతం బాబు, కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పి ధీరజ్ కునుబిల్లి పాల్గొన్నారు.

ముస్లిమ్ చిన్నారులతో సిఎం చంద్రబాబునాయుడు

గ్లోబల్ ఆస్పత్రి సీజ్

- కిడ్నీ రాకెట్ సూత్రధారి డిసిహెచ్‌ఎస్ ఆంజనేయులు
- ఏడుగురిపై మానవ అవయవాల అక్రమ రవాణా, చీటింగ్, హత్య కేసు నమోదు

గ్లోబల్ ఆస్పత్రిని సీజ్ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కిడ్నీ రాకెట్ ఘటన దృష్ట్యా గ్లోబల్ ఆస్పత్రిని సీజ్ చేశారు. గ్లోబల్ ఆసుపత్రిలో బుధవారం డెమో అధికారిణి దేవశిరోమణి, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ రమేష్ బాబు, 104 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజ్ గోపాల్ బృందం విచారణ చేపట్టారు. రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. విచారణ సమయంలో ఆస్పత్రికి అనుమతి ఉన్నట్లు సర్టిఫికేట్ ల్యామినేషన్ లేకపోవడంతో అధికారులు ఆస్పత్రి నిర్వాహకుడు డాక్టర్ అవినాష్‌ను ప్రశ్నించారు. లోతుగా దర్యాప్తు చేస్తుండడంతో మరిన్ని దురాగతాలు బయట పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. అపోలో మేనేజర్ ముఖేష్‌ను విచారించారు. అనంతరం గ్లోబల్ ఆస్పత్రిలో విచారణ చేపట్టారు. మదనపల్లె కిడ్నీ రాకెట్ సూత్రధారి జిల్లా వైద్యశాలల సమన్వయకర్త (డిసిహెచ్ఎస్) డాక్టర్ ఆంజనేయులు అని ప్రాథమిక విచారణలో తేట తెల్లమైంది. మత్తుమందు డాక్టర్‌గా సుదీర్ఘ అను భవం గడించిన డాక్టర్ ఆంజనేయులుకు మదనపల్లెతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా, అనంతపురం, కడప జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల నిర్వాహకులతో పరిచయాలు ఉన్నాయి. జిల్లా స్థాయి అధికారిగా ఉండడంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మదనపల్లె ఎస్‌బిఐ కాలనీలో నివాసాల మధ్య అనుమతి లేని ప్రదేశంలో గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని సొంతంగా నిర్మించి ఏడాదిగా నిర్వహిస్తున్నారు. తన కుమారుడు అవినాష్ ఆర్థో సర్జన్‌గా, కోడలు శాశ్వతి ఆప్తాలమిక్ సర్జన్‌గా ఉండగా, డాక్టర్ ఆంజనేయులు థైరాయిడ్, చక్కెర వ్యాధి తదితర వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నారు. మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పిపిపి విధానం ద్వారా అపోలో వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్‌లో డాక్టర్ ఆంజనేయులు తన పలుకుబడిని ఉపయోగించి కోడలు డాక్టర్ శాశ్వతికి మెడికల్ ఆఫీసర్‌గా పోస్టు తెప్పించుకున్నాడు.

డయాలసిస్ సెంటర్ నుంచే కిడ్నీల వ్యాపారం : డయాలసిస్ సెంటర్ నుంచే కడ్నీల వ్యాపారానికి బీజం పడింది. మదనపల్లె డయాలసిస్ సెంటర్‌లో టెక్నీషియన్‌గా ఉన్న బాలరంగడు, కదిరి డయాలసిస్ టెక్నీషియన్‌గా ఉన్న మెహరాజ్‌లను డాక్టర్ ఆంజనేయులు ప్రభావితం చేశారు. అక్కడికి వచ్చే డయాలసిస్ పేషంట్లలో ఆర్థికంగా బలంగా ఉన్న వారిని ఎంపిక చేసి, వారికి కిడ్నీలను ఏర్పాటు చేసే బాధ్యత బాలరంగడు, మెహరాజ్ తీసుకున్నారు. అక్కడి నుంచి విశాఖపట్నం జిల్లా గాజువాకకు చెందిన బ్రోకర్లు పద్మ, సత్య, సూరిబాబుతో సంప్రదింపులు జరిపి వీరికి సన్నిహితురాలు, ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఒంటరి మహిళ యమునను ఎంపిక చేసుకున్నారు.

పిక్నిక్‌కు వెళుతున్నానని ఇంట్లో చెప్పిన యమున: తన స్నేహితులతో కలిసి పిక్నిక్‌కు వెళుతున్నానంటూ తల్లి సూరమ్మ, తమ్ముడు నాగేంద్రకు చెప్పిన యమున ఇంట్లో నుంచి ఈ నెల 6వ తేదీ గురువారం వెళ్లింది. సోమవారం యమున సెల్ నుంచే తల్లి సూరమ్మకు పద్మ ఫోన్ చేసి యమున చనిపోయినట్లు చెప్పడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఈ విషయమై రెండో పట్టణ సిఐ రాజారెడ్డి బుధవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ గాజువాక మండలానికి చెందిన పద్మ, సత్య, సూరిబాబులకు మదనపల్లె డయాలసిస్ కేంద్రంలో పనిచేసే బాలరంగడు, కదిరి డయాలసిస్ కేంద్రంలో పనిచేసే మెహరాజ్‌లతో యమునకు పరిచయం ఉందన్నారు. వీరు యమునను నమ్మించి మదనపల్లి తీసుకువచ్చి గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీ ఆపరేషన్ వేయించారన్నారు. ఆపరేషన్ సమయంలో యమున చనిపోవడంతో మృతదేహాన్ని తిరుపతికి తరలించి, మృతురాలి తల్లికి సమాచారం ఇచ్చారన్నారు. ఈ వ్యవహారం చేయిదాటి మెడకు చుట్టుకునే పరిస్థితి ఏర్పడడంతో సూరిబాబు 112 పోన్ చేయగా తిరుపతి ఈస్ట్ పోలీసులు దర్యాప్తు చేపట్టి, తిరుపతిలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని మదనపల్లి టూటౌన్‌కు సమాచారం అందించారు. యమున తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం డిసిహెచ్‌ఎస్ ఆంజనేయులు, కిడ్నీ ఆపరేషన్ చేసిన బయటి డాక్టర్ ఒకరు, పద్మ, సత్య, సూరిబాబు, బాలరంగడు, మెహరాజ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై చీటింగ్, మానవ అవయవాల అక్రమ రవాణా, హత్య తదితర సెక్షన్లపై కేసు నమోదు చేసి పైఅధికారుల ఆదేశాలతో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామన్నారు.

కేసులో లేని డాక్టర్ అవినాష్, డాక్టర్ శాశ్వతి: కలకలం సృష్టించిన కిడ్నీ రాకెట్ కేసు గ్లోబల్ ఆస్పత్రి చుట్టూనే నడిచింది. ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ అవినాష్, డాక్టర్ శాశ్వతి కిడ్నీ రాకెట్ వ్యవహారంలో వీరు కీలకంగా వ్యవహరించినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు నమోదు చేసిన కేసులో వీరిద్దరూ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఎంతమంది ప్రమేయం ఉన్నా అందరిపైనా కేసులు నమోదు చేస్తామని పోలీసులు చెబుతున్నారు.

మా బిడ్డను పొట్టన పెట్టుకున్నారు: నా కుమార్తె యమున భర్త చనిపోయిన షాపులో పని చేసుకుంటూ తన పదేళ్ల కుమారుడిని పోషించుకుంటోందని తల్లి సూరమ్మ కన్నీటి పర్యంతమైంది. పిక్నిక్ వెళ్తున్నానని చెప్పి మాయలోళ్ల బారిన పడి ప్రాణాలు కోల్పోయిందన్నారు. యమునకు సన్నిహితంగా ఉన్న సూరిబాబు, అతనికి తెలిసిన పద్మ, సత్య మా అక్కను నమ్మించి కిడ్నీ తీసేసి చంపేశారని తమ్ముడు నాగేంద్ర ఆరోపించారు. మానవ అవయ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకిఒవాలని మృతురాలి బాబాయ్ అప్పారావురెడ్డి, మామయ్య నూకరెడ్డి కోరుతున్నారు.

కిడ్నీ దొంగలను కఠినంగా శిక్షించాలి : సిపిఎం

కిడ్నీ దొంగలను కఠినంగా శిక్షించాలని, డిసిహెచ్‌ఎస్ ఆంజనేయులును అరెస్టు చేసి డాక్టర్ పట్టా వెనక్కి తీసుకోవాలని, గ్లోబల్ ఆసుపత్రిని మూసివేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లెలో కిడ్నీ రాకెట్ ముఠా గుట్టును విప్పాల్సిన అవసరం ఉందని, అందుకోసం సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కిడ్నీ రాకెట్ ముఠా సభ్యుల మధ్య ఒప్పందాలు కుదరకపోవడంతోనే ఈ దందా బయటపడిందని లేని పక్షంలో తెలిసే ప్రశ్నే లేదన్నారు. ఎన్ని రోజులుగా కిడ్నీల దొంగతనం జరుగుతోందో, ఎంతమంది చనిపోయారో, సమాచారం సమగ్రంగా రాబట్టాలని చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, ప్రభాకర్‌రెడ్డి, గొంగడి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

గ్లోబల్ ఆస్పత్రిలో విచారణ చేస్తున్న అధికారులు

మాట్లాడుతున్న యమున కుటుంబ సభ్యులు

పిపిపి విధానాన్ని ఆపే వరకూ ఉద్యమం

రాయచోటి : నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

పేద, బడుగు. బలహీన వర్గాల ప్రజలకు ఉచిత వైద్యంతో పాటు వైద్యవిద్యను అందివ్వకుండా కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణపై బుధవారం రాయచోటి పట్టణంలో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహిచారు. ర్యాలీ పట్టణంలోని వైసిపి కార్యాలయం వద్ద నుంచి రింగ్ రోడ్డు మీద సుండుపల్లి మార్గంలోని ఆర్‌డిఒ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ప్రజలకు నాణ్యమైన వైద్య విద్యను అందించాలన్న లక్ష్యంతో వైసిపి ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికి నాంది పలికిందన్నారు. ఐదు కళాశాలల నిర్మాణం పూర్తి అడ్మిషన్లు కూడా జరగాయన్నారు. మిగిలినక మిగిలిన కళాశాలలను పిపిపి విధానం పేరుతో ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోకి అందించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో ఒక మెడికల్ కళాశాలకు ఏర్పాటుకు కూడా నాంది పలకపోగా, ఒక మెడికల్ సీట్ కూడా పెంచలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మంజూరైన మెడికల్ కళాశాలను నిధుల కొరత అంటూ ప్రయివేటీకరించడం దారుణం అన్నారు. ప్రభుత్వ వైద్య విద్యను మల్టీనేషనల్ కంపెనీలకు అప్పగించడం ప్రజాసేవను లాభాల వ్యాపారంగా మార్చే ప్రమాదకర చర్య అని ఆయన మండిపడ్డారు. పేదల పక్షాన నిలబడడం పోరాటం ద్వారా ప్రభుత్వ వైద్య విద్యను కాపాడమే ధ్యేయంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి పార్టీ నేతలతో కలిసి ఆర్‌డిఒ కార్యాలయం ఎఒ తులసమ్మకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్ బాష, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాద్‌రెడ్డి, బాబ్జి, డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాజీ ఎంపిపి రెడ్డయ్య పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్ : ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో యువనాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన ప్రజా ఉద్యమం నిరసన ప్రదర్శన జరిగింది. ఈ నిరసన ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, వైసిపి కార్యనిర్వాక కమిటీ సభ్యులు షమీమ్ అస్లాం, మదనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మనుజ, పార్లమెంట్ అబ్జర్వర్ నూతన కాలువ అనిషా రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక చిత్తూరు బస్టాండ్ వాల్మీకి విగ్రహం నుండి నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు బ్యానర్లు, ప్లకార్డులు, నినాదాలతోసబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగించారు. అనంతరం కార్యాలయం ఎఒ నిర్మలాదేవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మునిసిపల్ కౌన్సిలర్లు, వైసిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎ.కరీముల్లా, లియాఖత్ అలీ, ఇర్ఫాన్ షేక్, మయూరి రఘునాథ్ రెడ్డి, నాయకులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి మహేష్, సుగుణ ఆంజనేయులు పాల్గొన్నారు.

రాజంపేట : ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దుర్మార్గమని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమ ర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఆర్అండ్‌బి అతిథి గృహం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వైసీపీ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, ఎంపిటిసి నాగ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. **రైల్వేకోడూరు:** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో ఐదు మండలాల వైసిపి కార్యకర్తలు నాయకులు వామ పక్షాలు, మేధావులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ నుంచి ర్యాలీగా మొదలై తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐకి వినతిపత్రం సమర్పించారు. **పీలేరు :** ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రయివేటీకరణ ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకోవాలని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీ కరణను వ్యతిరేకిస్తూ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిటి ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, నల్లారి తిమ్మారెడ్డి, రాహుల్ చక్రవర్తిరెడ్డి, ఎంపిపి కంభం సతీష్ కుమార్ రెడ్డి, జడ్‌పిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తంబళ్లపల్లిలో ప్రజా ఉద్యమ ర్యాలీజరిగింది. వైఎస్ఆర్ సర్కిల్‌లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలతో పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. కార్యక్రమంలో నియోజక వర్గ స్థాయిలోని మండల పార్టీ కన్వీనర్లు ఎంపిపిలు, సర్పంచులు, నాయకుల కె.ఆర్ మల్ రెడ్డి, కిషోర్ రెడ్డి, శివారెడ్డి, మల్లికార్జున, నరేంద్ర రెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: పేదల సొంతింటి కల సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే షాజహాన్ బాష పేర్కొన్నారు. రూరల్ మండలం అంకిశెట్టిపల్లిలో బుధ వారం సునీతకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై సునీతకు గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ గృహప్రవేశ కార్యక్రమం అట్టహాసంగా జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మదనపల్లి నియోజకవర్గంలో ఉన్న పేదలందరికీ స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మా ణాలు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ దీనదయాల్‌రాజు, అంకిశెట్టిపల్లి ఇన్‌ఛార్జి జంగాల వెంకటరమణ, ముసలికుంట నాగయ్య, కొప్పల వెంకటరమణ, చిప్పిలి చెంద్రాయుడు, బీదం గురునాథ్ యాదవ్, దుబ్బిగాళ్ల భాస్కర్, సీతక ప్రతాప్, బాలమాలి శేఖర్, మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యుమోనియా వ్యాధి రహిత బాల్యం కోసం కృషి

ప్రజాశక్తి-పీలేరు : న్యుమోనియా వ్యాధి రహిత బాల్యాన్ని ఆశిస్తూ సమష్టిగా కృషి చేద్దామని జిల్లా వ్యాధినిరోధక టీకాలు నిర్వహణ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా పీలేరు మండలం, గూడరేవుపల్లెలో తల్లులకు 'బాల్యానికి - న్యుమోనియా వద్దు' అనే అంశంపై ఉషశ్రీ అవగాహన కల్పించి తల్లులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో జ్వరం, వేగంగా శ్వాసతీసుకోడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఆకలి మందగించడం వంటివి న్యుమోనియా వ్యాధి లక్షణాలు కావచ్చని, వీటిని నిర్లక్ష్యం చేయకుండా వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు. న్యుమోనియా పిల్లల్లో చాలా ప్రమాదమైందని, చేతుల శుభ్రత లోపం, తక్కువ బరువుతో జననం, గాలి కాలుష్యం, పోషకాహారలోపం, 0-5 సంవత్సరాల లోపు పిల్లలు న్యుమోనియాకు సులభంగా గురవుతారని చెప్పారు. పిల్లలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టడం వల్ల సమతుల్య పోషకాహారం, సురక్షితనీరు, నిర్దేశించిన సమయానికి టీకాలు, ఇవ్వడం వల్ల న్యుమోనియా రాకుండా పిల్లల్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తలుపుల పిహెచ్‌సి ప్రధాన విద్యాధికారిని డాక్టర్ శ్రీగిరీష, పర్యవేక్షణ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

తల్లులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఉషశ్రీ

విజయవంతంగా 'స్త్రీ శక్తి' అమలు

- ఆర్‌టిసి జోనల్ చైర్మన్ నాగరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా మహిళల కోసం స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతుందని, 90 రోజుల్లో ఐదు కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని ఆర్‌టిసి జోనల్ చైర్మన్ నాగరాజు వెల్లడించారు. బుధవారం ఆర్ఎం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళల ప్రయాణం కోసం రూ. 207 కోట్లు చెల్లించిందని పేర్కొన్నారు. చాలామంది మహిళలు కూటమి ప్రభుత్వం పట్ల సంతృప్తితో ఉన్నారని తెలిపారు. సిఎం చంద్రబాబు దయతో తాము పుణ్యక్షేత్రాలు వెళుతున్నామని మహిళు తమకు స్వయంగా తెలియజేశారని చెప్పారు. ప్రభుత్వానికి కృతజ్ఞతతో ఉంటామని ఉద్ఘాటించారని పేర్కొ న్నారు. పథకం అమలులో వస్తున్న సాధక బాధకాలను అధికారులు చూసుకోవాలని స్పష్టం చేశారు. ఉద్యోగులకు, విద్యార్థులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఆర్థికంగా బలపడాలనుకునే వారికి ఈ పథకం ఉపయో గపడు తుందని చెప్పారు. శైవ క్షేత్రాలకు 100 బస్సులు నడుపుతు న్నామని చెప్పారు. జోన్ పరిధిలో రూ.5 కోట్లు ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. కార్తీక మాసం ఇంకా కొన్ని రోజులు ఉన్న కారణంగా మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఆర్‌టిసి సురక్షిత ప్రయాణం అందిస్తుందని తెలిపారు. అర్హులైన వారికి ఉద్యోగోన్నతలు కల్పించేందుకు సిఎంచంద్రబాబు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అదనపు బస్సులు త్వరలో వస్తాయని వివరించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్‌టిసి బస్సులు ప్రయాణికులతో ఒక జాతరను తలపిస్తున్నాయని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం ఆర్‌టిసిని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కారుణ్య నియామకాలను చేపడతామని తెలిపారు. ఖాళీలను కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేస్తామని పేర్కొన్నారు. దాదాపు 7,500 మందిని రిక్రూట్మెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు.



మాట్లాడుతున్న పూల నాగరాజు

'వెలుగు'ను సందర్శించిన జడ్జి కీర్తన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని అమ్మచెరువుమిట్టలోని వెలుగు వృద్ధాశ్రమాన్ని మదనపల్లి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కీర్తన బుధవారం సందర్శించారు. వెలుగు సెక్రటరీ ఉదయ మోహన్‌రెడ్డి, వృద్ధులు జడ్జి కీర్తన, గ్రామజ్యోతి సొసైటీ అధ్యక్షులు పారా లీగల్ వాలంటీర్ సు భద్రలకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. వృద్ధుల ఆరోగ్యం, వసతి, ఆహార సదుపాయాలు, సిబ్బంది సేవలను జడ్జి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు లీగల్ సర్వీసెస్‌లో భాగంగా ఇలాంటి వృద్ధాశ్రమాలలో వృద్ధులను ఎలా చూసుకుంటున్నారు. వారికి ఎలాంటి సదుపాయాలను అందిస్తున్నారనే విషయాలను తెలుసుకో వడానికి వెలుగు వృద్ధాశ్రమానికి వచ్చినట్లు చెప్పారు. వృద్ధులు ప్రేమ, ఆదరణతో జీవించేం దుకు ఇలాంటి సంస్థలు సమాజానికి ఆదర్శమని ప్రశంసించారు. వృద్ధుల సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న వెలుగు సంస్థ సిబ్బందిని అభినందించారు. అనంతరం పారా లీగల్ వాలంటీర్ సుభద్ర మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులను భారంగా భావించి వదిలేస్తున్న ఈ రోజుల్లో వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ్ మోహన్‌రెడ్డి ఇంత మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించి, వారి ఆలనాపాలనా చూసుకుంటున్నారని అభినందించారు. ఈ సందర్భంగా ఉదయ మోహన్ జడ్జి కీర్తన, సుభద్రలకు జ్ఞాపికలను అందించి శాలువతో సత్కరించారు.

జడ్జి కీర్తనకు జ్ఞాపికను అందిస్తున్న ఉదయమోహన్‌రెడ్డి

ఉపాధి హామీ సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపిడిఓ మేష్ బాబు

'ఉపాధి' కూలీలకు ఇకెవైసి తప్పనిసరి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని పనులలో కూలీల సంఖ్యను పెంచాలని, శ్రామికుల జాబ్ కార్డులకు ఇకెవైసి ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని ఎంపిడిఒ రమేష్‌బాబు అన్నారు. బుధవారం ఎపిఒ రమేష్‌తో కలసి ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో శ్రామికులు సక్రమంగా పాల్గొనేలా, వారికి అందే ప్రయోజనాలలో అవకతవకలను అరికట్ట డానికి ప్రభుత్వం ఇకెవైసి ప్రక్రియను చేపట్టాలని ఆదేశించిందన్నారు. ఇప్పటివరకు కొంతవరకు మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన కూలీలు కూడా జాబ్ కార్డులకు వేగంగా ఇకెవైసి చేయించు కోవాలన్నారు. పని దినాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలించి, పనులపై తగిన ఫోటోలు కూలీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్యను పెంచడానికి అందరూ కృషి చేయాలన్నారు. సిబ్బందికి వారి పరిధిలో ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారుల ఆదేశాల మేరకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎపిఒ రమేష్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి సైకిల్ పోలో పోటీలకు 'గురుకుల' విద్యార్థినులు

ప్రజాశక్తి-నందలూరు

జాతీయస్థాయి సైకిల్ పోలో పోటీలకు ఆడపూరులోని అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు తమ ప్రతిభను చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ హైమావతి పేర్కొన్నారు.కడప జిల్లా, ప్రొద్దుటూరులో అక్టోబర్ నెల 30వ తేదీన జరిగిన రాష్ట్ర స్థాయి సైకిల్ పోలో ఎంపికలలో తమ కళాశాలకు జూనియర్ బైపిసి చదువుతున్న విద్యార్థినిలు అనూష, ప్రవల్లిక, మొదటి ఎంపిసి దివ్యజ ఎంపిక అయ్యారని తెలిపారు. వీరు నవంబర్ 15 నుంచి 18 వరకు రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే ఫెడరేషన్ కప్స్ లో పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆధ్యాపక బృందం, విద్యార్థులు అభినందించారు.

అథ్లెటిక్స్ పోటీలకు హాసిని..

హాసినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కలికిరి : అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల పరుగు పందెంలో కలికిరి జడ్‌పిహెచ్‌ఎస్ ఇందిరమ్మ కాలనీ విద్యార్థిని హాసిని జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పీడీ మోహన్ రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పలాస మండలంలో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఎస్‌జిఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అండర్-14 విభాగంలో 100 మీటర్ల పరుగులో పాల్గొన్న హాసిని జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని హెచ్‌ఎం రమేష్‌కుమార్ రెడ్డి, పీడీ రెడ్డి మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సుజిత్, హసీనా, కుమారి, అశోక్, సురేఖ అభినందనలు తెలిపారు.

ఉరుసు మహోత్సవానికి ఎంపీకి ఆహ్వానం

ప్రజాశక్తి - నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధి లోని అరవపల్లి రైల్వే ప్రాంగణం లోఉన్న హజ్రత్ ఖాదర్ వల్లి వారి 134వ ఉరుసు ఉత్సవ కార్యక్రమం ఈనెల 28, 29 తేదీలలో దర్గా కమిటీ చైర్మన్ కమాల్‌బాష పేర్కొన్నారు. బుధవారం రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడని దర్గా కమిటీ చైర్మన్ కమాల్‌బాష, మండల కో-ఆప్షన్ సభ్యులు కలీముల్లా ఖాన్, కార్యదర్శి కరిముల్లా, కమిటీ సభ్యులు ఇంతియాజ్, షాజహాన్ ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలకు సహకారం అందిస్తామన్నారు..

రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-కలికిరి : స్థానిక శాఖ గ్రంథాలయం కలికిరిలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని గ్రంథాలయ అధికారి విజయకుమార్ అన్నారు. 14 తేదీన గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, 15వ తేదీన పుస్తక ప్రదర్శన, 16వ తేదీన కవి సమ్మేళనం ఉంటుందన్నారు. 17న గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించడం 18వ తేదీన స్త్రీ సాధికారత మీద చర్చ, మాదకద్రవ్యాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. 19న విద్యార్థులకు వివిధ రకాల పోటీ పోటీలు నిర్వహించడం, 20న బహుమతి ప్రధానోత్సవం, ముగింపు వేడుకలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సందర్శించాలని డిఎస్‌సికి ప్రయత్నిస్తున్న విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెట్-2025కు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాబోవు రాబోవు డిఎస్‌సిలో ఉద్యోగం సాధించాలన్నారు. కార్యక్రమానికి ప్రజలు, పాఠకులు, విద్యార్థులు విజ్ఞానవంతులు అందరూ పాల్గొని 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు :'చమర్తి'

ప్రజాశక్తి-వీరబల్లి : మండలంలో అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలలు సహకారం చేస్తామని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు తెలిపారు. బుధవారం మండలంలోని తాటికుంటపల్లి పంచాయతీ శికారుపాలెంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 స్కీం ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటలు కాదు చేతల్లో నిరూపించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. సిఎం చంద్రబాబు పర్యటిస్తున్న సమయంలోనే తాను టిడ్కో ఇళ్లను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరికి సొంతింటి కల ఉంటుందని ఆకలను తాము నిజం చేసి చూపుతామన్నారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు, హౌసింగ్ డిఇ మురళీకృష్ణ, ఎఇమల్లికార్జున, వీరబల్లి క్లస్టర్ ఇంచార్జ్ పోరుమామిళ్ల చలపతి నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు ప్రారంభిస్తున్న జగన్మోహన్‌రాజు

సోలార్ ఫెన్సింగ్‌తో పందుల నుంచి పంట రక్షణ

ప్రజాశక్తి-కలికిరి

సోలార్‌ఫెన్సింగ్‌తో పందుల నుంచి పంటలను రక్షించుకోవచ్చుని కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి సమన్వయ కర్త డాక్టర్ కె.మంజుల, డాక్టర్.వై. పీరుసాహెబ్ పేర్కొన్నారు.పందుల నుంచి పంటల రక్షణ యాజమాన్యంపై రైతులకు సూచనలు, సలహాలు అందించారు. జిల్లాలో పంట నష్టం కలిగించే వన్య ప్రాణుల్లో అడవి పందులు ప్రధానమైనవన్నారు. వాటి నివారణ పద్ధతులు రైతులకు వివరించారు. వేరుశనగ, మొక్కజొన్న, వరి, చెరకు ఇతర పంటల్లో ఖరీఫ్, రబీ కాలంలో అడవి పందులు ఆశించి ఎక్కువ నష్టం కలుగచేస్తున్నాయన్నారు. అడవి పందులు ఆశించటం వలన పంట విస్తీర్ణం కూడా తగ్గుతుందని, అడవి పందుల యొక్క ఉనికి ఎక్కువగా గడ్డి ప్రాంతాలు, అడవులు, కొండలు, వ్యవసాయ ప్రాంతాల్లో ఉంటాయని, వీటికి వాసన గ్రహించే శక్తి ఎక్కువగా ఉండటం వలన ఉండటం వలనవాసన ద్వారా పంటల్ని గుర్తించి అక్కడికి వచ్చి పంటల్ని నాశనం చేస్తాయన్నారు. వివిధ పంటల్లో అడవి పందులు ఎక్కువగా పరిపక్వ దశల్లో నష్టాన్ని కలుగ చేయడం వలన రైతులకు నష్టపోతారని తెలిపారు.సాంప్రదాయ పద్ధతుల ద్వారా అడవి పందులను పొలాల్లోకి రాకుండా నివారించేందుకు పొలంచుట్టు పాత చీరలను కట్టడం, డ్రిప్ వైర్, జిఐ. వైర్, గ్రీన్ నెట్స్‌ను ఉపయోగించి, వివిధ శబ్దాలు చేసే పరికరాలను పొలంలో అమర్చడం ద్వారా కొంత వరకు నియంత్రించ వచ్చునన్నారు. పొలం చుట్టూ సోలార్ ఫెన్సె ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం అని, మార్కెట్లో సోలార్ శక్తితో పనిచేసే సోలార్ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వివిధ పద్ధతులలో అడవి పందుల నివారణలో సోలార్ ఫెన్సింగ్ సమర్థవంతంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ మధ్య కాలంలో సోలార్ ఫెన్సింగ్ పద్ధతి సమర్థవంతంగా పనిచేస్తూ ప్రాచుర్యంలోనికి వచ్చి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

పందుల నివారణ కోసం పొలంలో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్న రైతులు

సోలార్ ఫెన్సింగ్‌తో పొలం చుట్టూ జీఐ వైరు1 అడుగు ఎత్తులో3 వరసల్లో ఏర్పాటు చేయడం ద్వారా అది సమర్థవంతంగా అడవి పందుల ప్రవేశాన్ని నిరోధిస్తుందన్నారు. ఇందులో సోలార్ ప్లేట్ల ద్వారా 11 వోల్టులు విద్యుత్ ఉత్పత్తి చేయబడి స్వల్పమోతాదులో వైర్ల ద్వారా ప్రసారం జరిగి అడవి పందులకు విద్యుదాఘాతానికి గురై పంట పొలాలవైపు రావడానికి జంకుతాయన్నారు. మిగతా పందులు ఏదో ఆపద వున్నదని భయపడి వెనుకకు వెళ్ళిపోతాయని తెలిపారు. ఈ పద్ధతి చాలా సమర్థవంతంగా అడవి పందుల బెడదను తగ్గిస్తుందని, 5 ఎకరాలకు రూ. 10,000 నుంచి 20,000 ఖర్చుతో ఏర్పాటు చేసుకోవచ్చునని, జిల్లాలో కొంతమంది రైతులు సోలార్ ఫెన్సింగ్ ఉపయోగించి అడవి పందుల నివారణ సమర్థవంతంగా చేసుకుంటున్నారని వారు తెలిపారు.

15న ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు : ఎంఇఒ

మాట్లాడుతున్న ఎంఇఒ-2 నారాయణ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఈనెల 15న శనివారం టీచర్స్ టోర్నమెంట్ ద్వారా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి-2 నారాయణ అన్నారు. బుధవారం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ అమృత ప్రియ దర్శినితో కలిసి మండలంలోని జడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎంతో ఉపాధ్యాయులతో వ్యాయామ ఉపాధ్యాయుల యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యా యులకు క్రీడా పోటీలను నిర్వహించదలచామన్నారు. ఈనెల 15న నిమ్మన పల్లి జడ్‌పి హైస్కూల్ (తెలుగు) క్రీడా మైదానంలో పురుషులకు క్రికెట్ పోటీ లను, మహిళలకు త్రో బాల్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులను జట్లుగా ఏర్పాటు చేస్తున్నామని టీచర్స్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో నిత్యం హడావిడిగా ఉండే ఉపాధ్యాయులకు ఈ క్రీడలు కొంత ఆహ్లాదాన్ని, ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు. ఈ క్రీడల ద్వారా ఉపాధ్యాయులలో నూతన ఉత్తేజాన్ని నింపనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనబోతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యుటిఎఫ్ నాయకులు గోబ్రియా నాయక్, రవీంద్ర, నాదిర్ షావలి, పాఠశాలల హెచ్‌ఎంలు, పిడిలు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

సేంద్రియ వ్యవసాయంతో రైతులు నాణ్యమైన దిగుబడులను సాధించి, తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాన్ని అర్జించవచ్చని మండల వ్యవసాయ అధికారిని మంజుల అన్నారు. బుధవారం మండలంలోని తవళం గ్రామంలో వ్యవసాయ సహాయకులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు వ్యవసాయంపై పలు సూచనలు చేశారు. ఎఒ మంజుల మాట్లాడుతూ.. రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఇ-పంటలో క్షేత్రస్థాయి సిబ్బంది చేత తప్పకుండా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఇ-పంట నమోదు నమోదైన పంటల వివరాల ఆధారంగానే ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు, సేవలు, పంట నష్ట పరిహారాలు వ్యవసాయ శాఖ ద్వారా అందడం జరుగుతుందని సూచించారు. ప్రస్తుతం ప్రతి పంటలోనూ రైతులు విరివిగా రసాయనక ఎరువులు, పురుగుమందులను ఉపయోగిస్తున్నారని తద్వారా పంట దిగుబడితో పాటు నాణ్యత కోల్పోవడం జరుగుతుందన్నారు. అధికంగా రసాయనక ఎరువులు వాడడం వలన భూమి సారవంతాన్ని కూడా నేడు రైతు కోల్పోతున్నాడని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మధు, గణేష్ కుమార్, రైతులు పాల్గొన్నారు.**కలకడ:** ఉలవ పంట దిగుబడి అధికంగా రావాలంటే రైతులు కాంప్లెక్స్ ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి ఎంఆర్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కోటగుడిబండ, కోన పంచాయతీలలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అవగాహన కల్పించామన్నారు.ఈ రెండు పంచాయతీలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వర్షాభావ పంటలైన ఉలవ పంటను ఈ సీజన్‌లో సాగు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది

పుల్లంపేట : రైతులకు సూచనలు ఇస్తున్న ఎఒ ప్రవీణ్

ఇంద్రజ, శ్రావణి, అనిల్, రైతులుపాల్గొన్నారు.**పుల్లంపేట :** మండల పరిధిలోని రెడ్డిపల్లి మరియు రామక్కపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ వ్యవసాయ పంటలు, ఉద్యాన పంటలలో రసాయన ఎరువులు, రసాయన పురుగు మందుల వాడకం గురించి రైతులకు వివరించారు. అధికంగా రసాయన పురుగుమందులను వినియోగించడం వలన పర్యావరణ కాలుష్యం జరుగుతుందన్నారు. పంట మార్పిడి చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. మండలంలోని రైతు సేవ కేంద్రంలో యూరియా, డిఎపి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావలసిన రైతులు ఆధార్ కార్డు మరియు పాస్‌బుక్ వివరాలు అందచేసి ఎరువులు తీసుకోవాలని తెలిపారు.

నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

నీటి వృథాను అరికడదాం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

నీటి సంరక్షణను చేపట్టి నీరును వృథాను అరికడదామని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. నేషనల్ సర్వీస్ స్కీమ్‌లో భాగంగా బుధవారం ఎపి మోడల్ స్కూల్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కొత్తపల్లి గ్రామంలో నీటి సంరక్షణ నీరు వృథా నివారణపై ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి ఇళ్లల్లో నీళ్ల వృథా కాకుండా అరి కట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ జల సంరక్షణకు తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక పత్రాన్ని ఇస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

జాబ్‌మేళాలో 280 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-మదనపల్లె : ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల, మదనపల్లెలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఘన విజయవంతంగా ముగిసిందని కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు సుమారు 540 మంది అభ్యర్థులు హాజరయ్యాగా, అందులో 280 మంది అభ్యర్థులు ఉద్యోగాలను సాధించారని చెప్పారు. కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ మాట్లాడుతూ అందరూ కంపెనీ ఇంటర్వ్యూలకు చురుకుగా హాజరై ఉద్యోగాలు సాధించి తమ భవిష్యత్తును వెలుగులోకి తెచ్చుకోవాలని సూచిం చారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి అన్ని కంపెనీలలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవడం ద్వారా తమ కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, జిల్లా జూనియర్ ఎంప్లాయ్‌మెంట్ అధికారి దోణప్ప , అదనపు నైపుణ్య అభివృద్ధి అధికారి అరీఫ్, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎడిఎ మజీద్ అహ్మద్

ఎంఆర్‌పి ధరలకే ఎరువులు విక్రయించాలి

ప్రజాశక్తి-వీరబల్లి

ఎరువుల దుకాణదారులు ఎంఆర్‌పి ధరలకే ఎరువులను విక్రయించాలని అగ్రికల్చర్ ఎడిఎ మజీద్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం వీరబల్లిలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. వెంకటసాయి ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీ చేపట్టి ఎరువులు, మందులు పరిశీలించారు. రైతులకు ఎంత స్టాకు మందులు, ఎరువులు అమ్మారని రికార్డు తనిఖీ చేశారు. అనంతరం ఆయన ఎరువుల దుకాణ యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. రైతులకు అందాల్సిన ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఒ స్వాతి పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి లక్ష్యాలను అధిగమించాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట :విద్యార్థులు పట్టుదలతో చదివి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని నారాయణ విద్యాసంస్థల డిజిఎం కొండలరావు సూచించారు. పట్టణంలో నారాయణ పాఠశాలలో ఎస్‌ఎల్‌సి కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులు తమ సృజనాత్మలతో కూడిన వివిధ కృత్యాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డిజిఎం కొండలరావు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామచంద్ర రెడ్డి పిల్లల సృజనాత్మను కొనియాడారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఎజిఎం రవీంద్ర ఫణి కుమార్, ఆర్ఐ ఆంజనేయులు, ఆర్‌అండ్‌డి హెడ్ అరవి, కో-ఆర్డినేటర్ తహసీన్, వైస్ ప్రిన్సిపల్ జయచంద్ర, రూభి, రోజా, నాగమణి విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిజిఎం కొండలరావు

పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యాన విద్యార్థులు, అధ్యాపకులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

డాక్టర్ వైఎస్‌ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో కొర్లకుంట గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం రెండవ రోజుకు చేరింది. బుధవారం కొర్లకుంట గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు గ్రామ పరిసరసలను పరిశుభ్రం చేశారు. కలుపు మొక్కలు తొలగించి వీధుల్లో బ్లీచింగ్ చల్లారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచు కోవాలని గ్రామీణులకు విన్నవించారు. మధ్యాహ్నం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ప్లకార్డులు చేత పట్టుకొని గ్రామవీధులలో ర్యాలీని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని వృక్షాలు అయ్యేంత వరకు రక్షించుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షిస్తే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. మొక్కలే మానవ జీవనానికి ప్రాణాధారమని వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎ.నిశ్చల, డాక్టర్ బి.హరి మల్లికార్జున రెడ్డి, అధ్యా పకులు డాక్టర్ ఎం. జయప్రద, డాక్టర్ సురేంద్రనాథ రెడ్డి, డాక్టర్ అరుణోదయం, డాక్టర్ తులసి రామిరెడ్డి, డాక్టర్ కే.సిద్దేశ్వరి పాల్గొన్నారు.

మురుగు గుంటల్లో మందును పిచికారి చేస్తున్న వైద్య సిబ్బంది

ఇంటింటా లార్వా సర్వే

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని గాలివీడు-1 సచివాలయం పెద్దూరు గ్రామంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి లార్వా సర్వే నిర్వహిం చారు. విష జ్వరాలు ప్రబలుతున్నాయని ముందస్తుజాగ్రత్తగా శానిటేషన్, లార్వా సర్వేలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పెద్దూరులో తడి పొడి చెత్త ఎక్కువుగా ఉన్నచోట్ల బ్లీచింగ్ పౌడర్ చల్లించి అబైట్ మందును పిచికారి చేయించినట్లు తెలిపారు. గృహ సందర్శనార్థం ఇంటి లోపల బయట, తొట్టెలు, డ్రమ్ములు, ప్లాస్టిక్ వస్తువులు, టైర్లు, పాత కూలర్లను పరిశీలించి ఆబైట్ ద్రావణాన్ని పిచకారి చేయించామన్నారు. గృహాల్లో స్ప్రేయింగ్ రాజకుమార్ ద్వారా మందును పిచికారి చేయించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఫ్రైడే డ్రై డే పాటించి ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు వృద్ధి చెందితే మలేరియా, డెంగీ,చికున్‌గున్యా వంటి విషజ్వరాలు బారిన పడుతారన్నారు. ఇంటితో పాటు పరసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి తొట్టెలను తరచూ శుభ్రం చేసుకోవాలన్నారు. కూలర్లు, ట్యాంకర్లలో ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. లేకుంటే దోమలు వృద్ధి చెందుతాయన్నారు. కార్యక్ర మంలో హెల్త్ సూపర్‌వైజర్ సురేంద్రరెడ్డి, జి.మల్లికార్జున, ఆర్‌సి.సిద్ధమ్మ ఆరోగ్య కార్యకర్తలు పరమేశ్వరి, సుల్తాన్, బి.సుప్రజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులకు అనుగుణంగా జీవనశైలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

వాతావరణం మార్పులకు అనగుణంగా జీవన శైలి అలవర్చుకోవాలని ఎంపిడిఒ రెడ్డయ్య పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి మండల సభాభవనంలో ఎడి ఎపిడిటి4ఆర్ ప్రాజెక్ట్ మండల స్థాయి సీజనల్ లైవ్‌లీహుడ్ మ్యాపింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య రంగాలకు సంబంధించిన జీవనోపాధిలను గుర్తించి, వాతావరణ మార్పుల ప్రభావాలను చర్చించి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.ముఖ్య అతిథిగా హాజరైన డిపిఎం వెంకటమోహన్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా ఎండలు, అనియంత్రిత వర్షాలు వంటి ప్రమాదాలు స్థానిక వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులు అవలంబించేందుకు, జీవనోపాధిని మెరుగుపరచుకునేందుకు సహాయం చేయడం లక్ష్యమని వివరించారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావాలంటే రైతులు, ప్రభుత్వ శాఖలు, భాగస్వామ్య సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంటల నిర్వహణ ,విపత్తు సిద్ధతకు సంబంధించి సమయానుకూల వాతావరణ సూచనలు మరియు స్థానిక స్థాయి ప్రణాళికలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఎడి డాక్టర్ ఎస్ సుదీర్నాథ్ బెనర్జీ, వ్యవసాయ శాఖ అధికారి రాజకుమారి, ఉద్యాన శాఖ అధికారి సింధూరి, మత్స్యశాఖ అధికారి మోహన్, రైతు సాధికారత సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

సింగనమల మాజీ సర్పంచ్ యానాదయ్య మృతి

ప్రజాశక్తి-పెనగలూరు

యానాదయ్య (ఫైల్ ఫొటో)

మండల పరిధిలోని సింగనమల మాజీ సర్పంచ్ నీరుగట్టు యానాదయ్య(87) మంగళవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు యానాదయ్య మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. 1948 నుంచి కమ్యూనిస్టు పార్టీలో యానాదయ్య కొనసాగారు. ఆ పార్టీ సిద్ధాంతాల కలిగి ఉండటంతో జైలు శిక్ష కూడా అనుభవించారు. 1983లో దివంగత మాజీ మంత్రి బండారు రత్నసభాపతి అనుచరుడుగా టిడిపిలో చేరి ఆయన విజయానికి ఎంతగానో కృషి చేశారు. రాజకీయపరంగా 60 సంవత్సరాలు కొనసాగడమే కాకుండా నాలుగుసార్లు సర్పంచ్ గాను, మరో నాలుగు సార్లు ఈయన మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థులను కూడా ముఖాముఖి పోటీలలో గెలుపించుకున్నారు. గ్రామంలో రాజకీయ కురువృద్ధుడిగా పేరు కూడా ఉంది. కార్యక్రమంలో సింగనమల సర్పంచ్ ఎద్రి శివకుమార్, ఓబిలి, సింగనమల, సిద్ధవరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్‌లు షేక్ హబీబుల్లా, వెంకటేశ్వర్‌రెడ్డి, గుండ్లూరు సుబ్బరాయుడు, ఓబిలి గ్రామ ఆ పార్టీ అధ్యక్షుడు షేక్ అమిరుల్ల, ఈటిమార్పురం టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి పుచ్చకాయల రవికుమార్, పొందలూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు లేబాక శ్రీనివాసరెడ్డి, సిద్ధవరం నీటి సంఘ అధ్యక్షుడు గోపుగారి రెడ్డయ్యరెడ్డి, మండల ఆ పార్టీ బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు..

ప్రజాశక్తి-కలకడ

ద్విచక్ర వవాహనాన్ని బొలెరో వాహనం ఢీకొన్న సంఘటనలో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు కెవి పల్లి మండలం తిమ్మాపురం కురవపల్లికి చెందిన పాలేటి(60) తన టివిఎస్ ద్విచక్రవాహనంలో కలకడ సంతకు బయలుదేరాడు. ఈ క్రమంలో చిత్తూరు కర్నూలు జాతీయ రహదారి పోతువారిపల్లి సమీపంలోని జయప్రకాష్ ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద బొలెరో వాహనం వెనుకు నుండి బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో వృద్ధుడు మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.